ప్రజాశక్తి
బుధవారం 24 జులై 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల







దర్శి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-దర్శి

ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా స్వచ్ఛమైన నీరు అందించేలా ప్రత్యేక దష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తమీమ్ అన్సారియా ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో కలిసి దర్శిలోని ఒంగోలు బ్రాంచ్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్‌ను మరియు దర్శి బ్రాంచి కెనాల్ నుంచి దర్శి చెరువుకు నీరు సరఫరా చేసే పంపు హౌస్‌ను పరిశీలించారు. వాటర్ లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం దర్శి చెరువును, తాగునీటి సరఫరాకు సంబంధించిన ఫిల్టర్ బెడ్ యూనిట్‌ను మరియు రాపిడ్ శాండ్ ఫిల్టర్ యూనిట్‌నుకలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దర్శి ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం దర్శి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి నిర్దేశించిన స్థలాన్ని పరిశీలించారు. కురిచేడు మండల పరిధిలోని దర్శి బ్రాంచి కెనాల్ హెడ్ రెగ్యులేటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ ప్రజలకు తాగునీరు అందించడమే తమ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటికీ కుళాయిలు ఏర్పాటు చేసి ▶ 3లో

మృత్యు తీగ



- విద్యుత్ షాక్‌తో ముగ్గురు యువకులు మృతి
- మరణంలోనూ వీడని స్నేహం
- పునుగోడు ఎస్‌టి కాలనీ సమీపంలో ఘటన



మృతిచెందిన యువకులు

ప్రజాశక్తి-కనిగిరి

విద్యుత్ తీగ ఆ యువకుల పాలిట యమపాశంగా మారింది. ముగ్గురి ప్రాణాలను బలిగొంది. ఈ విషాదకర ఘటన కనిగిరి మండలం పునుగోడు ఎస్‌టి కాలనీ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. కనిగిరి పట్టణంలోని ఇందిరా కాలనీకి చెందిన కామినేని బాలాజీ(16), షేక్ నజీర్ ఖాన్ (16), దేవాంగనగర్‌కు చెందిన వీరమాచి గౌతమ్ కుమార్ (16) స్నేహితులు. ముగ్గురు కలిసి పునుగోడు ఎస్‌సికాలనీ సమీపం వద్ద రిజర్వాయర్‌ను చూసేందుకు స్కూటర్‌పై బయలు దేరారు. ఘటనా స్థలం వద్ద త్రిపేస్ విద్యుత్ తీగ తెగి రోడ్డుకు అడ్డంగా పడింది. ఈ విషయాన్ని గమనించని యువకులు ఆ విద్యుత్ పైనుంచే స్కూటర్‌ను నడిపారు. విద్యుత్ వైరు తగలడంతో షాక్ గురై రోడ్డుపై పడిపోయారు. మంటలు చెలరేగడంతో స్కూటర్ పూర్తిగా దగ్ధమైంది. యువకుల మృతదేహాలు కూడా కొంతమేర కాలి పోయాయి. అదే సమయంలో అటుగా వచ్చిన స్థానికులు ప్రమాదాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. డిఎస్‌పి రామరాజు, సిఐ దాసరి వెంకటేశ్వం౯రావుఎస్‌ఐ తిరువీధులత్యాగరాజు, విద్యుత్‌శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాల గురించి విచారించారు.

మరణంలోనూ వీడనిస్నేహబంధం

మతుడు బాలాజీ చదువు మానేసి పనులకు వెళ్తున్నాడు. గౌతమ్ కుమార్, నజీర్ ఖాన్ కనిగిరి పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. వీరు మంచి మిత్రులు.పొనుగోడు రిజర్వాయర్ చూసేందుకు వెళ్తూ విద్యుత్ షాక్‌తో మృత్యువాత పడ్డారు. మరణంలోనూ వారు స్నేహం వీడలేదు.

బోరున విలపించిన కుటుంబ సభ్యులు

తమ పిల్లల మృతి గురించి తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించిన తీరు అందరిని కలచివేసింది. యువకుల మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విద్యుత్ స్తంభానికి ఉన్న ఇన్సులేటర్‌కు బోల్ట్ బిగించక పోవటం వల్లనే విద్యుత్ వైరు గాలికి తెగి ▶ 3లో

వెనుకబడిన జిల్లా ప్రకాశం

- కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మల వెల్లడి
- తొలిసారిగా ప్రకాశం అంటూ జిల్లా పేరు ప్రస్తావన
- అమరావతికి రూ.15వేల కోట్లు
- కేటాయింపుపై పాలకపక్షం హర్షం



ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

రాష్ట్రంలోని టిడిపి కూటమి సహకారంలో కేంద్రంలో ఎన్‌డిఎ పాలన సాగిస్తోంది. దాని ప్రభావం ఏమిటో కేంద్రం బడ్జెట్‌లో చూపింది. రాష్ట్రంపై ఎన్నడూలేని ప్రేమ చూపినట్లు కనిపిస్తోంది. అమరావతికి రూ.15వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. దీనిపై తెలుగుదేశం శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఇక వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక గ్రాంట్లు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ తోపాటు ప్రకాశం జిల్లాకు ప్రత్యేక గ్రాంట్లు ఇస్తామని వెల్లడించారు. పార్లమెంటులో తొలిసారిగా ప్రకాశం జిల్లా పేరును కేంద్ర మంత్రి ప్రస్తావించారు. ఈ గ్రాంటు ఎంత అనేదీ స్పష్టత లేదు. వెనుకబడిన జిల్లాలకు గతంలో కొంత ఇచ్చారు. అపుడు ప్రకాశం జిల్లాచేర్చలేదు. ఇపుడు బడ్జెట్‌లో ప్రస్తావించారు. విభజన చట్టం అమలు చేస్తామని ప్రకటించారు. గతంలోనే ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చాలని కేంద్రానికి తీర్మానం కూడా పంపారు. ఇపుడు ఏదేమైనా పార్లమెంటులో వెనుకబడిన జిల్లాకు గ్రాంట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు.పారిశ్రామికకారిడార్ విశాఖ-చెన్నై మధ్య మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో కారిడార్ పరిధిలోకి జిల్లా కూడా వస్తోంది. తీర ప్రాంతంలో పెట్టే పరిశ్రమలకు కేంద్రం సహకారం అందించే అవకాశం ఉంది.ఏమి చేపడతారన్నదే చూడాలి. కొత్తగా పోర్టులు, ఇతర పరిశ్రమలకు ప్రతిపాదనలు తయారు చేయాల్సి ఉంది. చాలా కాలంగా విశాఖ-చైన్నై ఇండస్ట్రియల్ కారిడార్ చర్చ ఉంది. ఈ కారిడార్‌లో ఆశించిన స్థాయిలో మౌలిక సదుపాయాలుగానీ, పరిశ్రమలుగానీ రాలేదు. ఐదేళ్లలో ఏమీ కనిపించలేదు. రామాయపట్నం వద్ద నిర్మించే పోర్టు కూడా ప్రైవేటు కంపెనీలే చేపడుతున్నాయి. మిగతా విషయాలు ▶ 3లో

కలుషిత నీరే దిక్కు..!

- మరమ్మతులకు నోచని ఫిల్లరు బెడ్లు
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



మట్టితో నిండి ఉన్న ఫిల్టర్లు బెడ్లు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాల పరిస్థితి అధ్వానంగా తయారైంది. జిల్లాలో ఒక్క పథకం కూడా సక్రమంగడా పనిచేయడం లేదు. ఫిల్టర్లు మార్చకపోవడంతో నీరు శుద్ధి కావడం లేదు. కలుషిత నీరే సరఫరా అవుతోంది. దీంతో ప్రజలు రోగాల బారీన పడుతున్నారు. గుత్తేదారుల కోసం టెండర్లు పిలిచి పనులు చేయించే విధానం మాను కోవాలని ఈనెల 10న నిర్వహించిన జిల్లా ప్రజా ప్రతినిధులు , జిల్లా అధికారుల సంయుక్త సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ అసంతప్తి వ్యక్తం చేశారు.

మొన్నటి వరకు వర్షాలు పడక మంచినీటి చెరువులు ఎండిపోయాయి. భూగర్భజలాలు అడుగంటాయి. బోర్లు సైతం పనిచేయలేదు. ప్రజలకు రక్షిత మంచినీరు అందిస్తామన్న ప్రభుత్వ హామీ నిధుల లోటు కారణంగా అమలుకు నోచలేదు. అందుబాటులో ఉన్న సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలకు సంబందించి ఫిల్టర్లు ఏళ్ళ తరబడి మార్చలేదు. ఫలితంగా కలుషిత నీరు సరఫరా అవుతోంది. ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. సురక్షితమైన తాగునీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సముద్ర తీరప్రాంతంలోని చీరాల, బాపట్ల,రేపల్లె ప్రాంత ప్రజలు, పర్చూరు,వేమూరు, అద్దంకి ప్రాంతాల్లో నల్లరేగడి భూముల ప్రాంత ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. రొయ్యల చెరువులు, సముద్రంలో ఆటుపోటుల కారణంగా తీరప్రాంతంలోని భూగర్భజలాలు ఉప్పునీరుగా మారుతున్నాయి. కొని ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటాయి. చెరువులు ఎండిపోయాయి. బాపట్ల జిల్లాలో 459 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ఈ పంచాయతీల్లోని రక్షిత మంచినీటి పథకాలకు సంబంధించిన చెరువులు అడుగంటాయి. సాగర్ కాలువ, కొమ్మమూరు కాలువ ద్వారా తాగునీటి అవసరాల కోసం నీరు విడుదల చేసిన సమయంలో ఆ నీరు చెరువులకు సక్రమంగా చేరిన పరిస్థితి లేదు. చెరువుల్లో ఉన్న కొద్ది పాటి నీరు కూడా పచ్చగా వస్తున్నాయి. పంచాయతీల్లో నిధుల లేని కారణంగా నీటిని శుద్ధి చేయకుండా నేరుగా కుళాయిల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా పలు గ్రామాల్లో కుళాయిలు ఏర్పాటు చేశారు. మంచినీటి సరఫరా కోసం కొన్నిచోట్ల అదనపు ట్యాంకుల నిర్మాణాలు చేపట్టలేదు. పాత కాలం ట్యాంకులకే కొత్తగా కుళాయిలను అనుసంధానం చేశారు. ఫిల్టర్ ▶ 3లో

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO : 24/2023

IN

O.S.NO : 13/2023

గజ్జా వెంకట రంగయ్య .. పిటిషనర్ / వాది

ఎదిరి

నాగిశెట్టి నాగరాజు ..రెస్పాండెంట్/ ప్రతివాది

రెస్పాండెంట్ / ప్రతివాది వివరములు

నాగిశెట్టి నాగరాజు తండ్రి సిద్దయ్య,
వ్యాపారం, 69 సంవత్సరాలు,
తాళ్లపల్లి గ్రామము, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

సదరు I.A.NO 24/2023 IN O.S.NO.13/2023 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు I.A. లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిన మీరు కావలనని ఉద్దేశపూర్వకంగా నోటీసు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు I.A. లో నీ పై కోర్టు వారు 04-09-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పై తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పై తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు పిటిషన్ ను పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పిటిషనర్/వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం : 9849832808

మహారాజశ్రీ
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

A.R.C. NO : 10/2024

CCKR. Chits &Finance (P) LTD.... Ongole
(వాది తరపున Asst Manager,
Y Ramana Reddy) .....వాది

వర్సెస్

Karnati gowri krishna Reddy & 3 Others
.... ప్రతివాదులు

దావా సమన్లు

To

Opp 1) Karnati Gowri krishna Reddy
S/O Venkata Reddy,Yeswanth High school Flyover,near Bharat petroleum Bestavaripeta (p&md)Prakasam district

Opp 2) Konda Lakshmi Kantha Reddy
S/O Venkata Krishna Reddy, hostel welfare officer, government BC boys hostel Galijerugulla (po &v) B.S.peta (MD) Prakasam District.

Opp 3) Palanati RamanaReddy,
S/O Gopi Reddy,S.G.Teacher,B.S.M.aided primary school,papinenipalli (p&v) Ardhaveedu (md) Prakasam district

Opp 4) Vundela Srinivasula Reddy,
S/O PoliReddy,S.G.teacher,
M.P.U.P School, Che narayani palli (p&v) Markapuram (MD) Prakasam District.

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందునCHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 13-08-2024 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉద యం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది :13-08-2024

Order by
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు మండలం దోసకాయలపాడు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు జి సుబ్బయ్య, ఎల్ సుధాకరరావు వార్షిక తనిఖీని నిర్వహించారు. ఈ తనిఖీలో ముఖ్యంగా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను, పాఠశాల అన్ని రికార్డులను పరిశీలించి తగు చూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ తనిఖీలో ఉపాధ్యాయులు కొండయ్య, నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నాదేవి, ఆశాజ్యోతి, సిఆర్‌పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, దర్శి మండలం, దర్శి గ్రామ నివాసి అయిన **షేక్ చిన్న మస్తాన్ వలి** తండ్రి **కాశీం పీరా** అను వారు నాకు ఇచ్చిన సూచనల మేరకు యవన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు దర్శి గ్రామ సర్వే నెం.310/2 నందు గల 121 చ.గ.లు గల ఖాళీ స్థలము అస్తి కి సంబందించిన లింకు దస్తావేజులు, దర్శి సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు దస్తావేజు నెం.961/2008 తేది.**19.03.2008** మరియు దస్తావేజు నెం.3668/2011 తేది.28.04.2011 గల ఒరిజినల్ దస్తావేజుల ను తే.**15.07.2024** దీన పోటోస్టాట్ కాపీలు తీయించుటకు తీసుకువెళ్ళు క్రమములోదరి పట్టణంలోని గడియారం స్తంభం వద్ద పోగొట్టుకోవడమైనది, నా క్లయింటు సదరు దస్తావేజులను ఎంత వెతికిననూ దొరికియుండలేదు. కావున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పైన చెప్పబడిన దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటును వారి మొబైల్ 6300583785 ద్వారా సంప్రదించి కాని లేక ఈ క్రింద చిరునామాకు సంప్రదించి అయినా ఇవ్వబలసిందిగా కోరడమైనది.

నల్లపు సుబ్బారెడ్డి
అడ్వకేట్, బాలాజీ వెంచర్, దర్శి
సెల్:9441582454

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO : 547/2023

గంజరపల్లి శివశంకర్ ..వాది

ఎదిరి

తూర్పునాటి గోపాల్ ..ప్రతివాది

ప్రతివాది వివరములు

తూర్పునాటి గోపాల్ తండ్రి చెన్నయ్య,
వ్యాపారం, ఇంటి నెం 8-21-24/7బి, 58 సంవత్సరాలు,రాజా నగర్, గిద్దలూరు గ్రామము, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

సదరు O.S.No.547/2023 పైన కనబర్చిన అడ్రస్‌కు సదరు దావాలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు దావాసమన్లు పంపిన మీరు కావలనని ఉద్దేశపూర్వకంగా సమన్లు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు దావాలో నీ పై కోర్టు వారు 06-09-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పై తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పై వాయిదా తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు దావాను పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం : 9849832808

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO : 13/2023

గజ్జా వెంకట రంగయ్య ..వాది

ఎదిరి

నాగిశెట్టి నాగరాజు ..ప్రతివాది

ప్రతివాది వివరములు

నాగిశెట్టి నాగరాజు తండ్రి సిద్దయ్య,
వ్యాపారం, 69 సంవత్సరాలు,
తాళ్లపల్లి గ్రామము, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

సదరు O.S.No.13/2023 పైన కనబర్చిన అడ్రస్‌కు సదరు దావాలో కోర్టువారు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిన మీరు కావలనని ఉద్దేశపూర్వకంగా సమన్లు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు దావాలో నీ పై కోర్టు వారు 04-09-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పై తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడలపై వాయిదా తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు దావాను పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం : 9849832808

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జె.పంగులూరు శాఖ

SBI బ్రాంచి, జె.పంగులూరు శాఖ, బాపట్ల జిల్లా. 523214. సెల్: 77020 77288.

బంగారు నగల వేలం నోటీసు

ఇందుమూలముగా తెలియచేయుట ఏమనగా ఈ దిగువ తెలిపిన వ్యక్తులు మా బ్యాంక్ శాఖ నందు నగలు తాకట్టు పెట్టి తీసుకొన్న ఋణములు, రాబట్టుకొనుటకు 31-07-2024 బుధవారం, మధ్యాహ్నం 3గం.లలోపు బ్యాంక్ ఆవరణంలో బహిరంగ వేలము వేసి వారి బకాయిలకు జమకట్టబడును. ఏ కారణమునైనా నోటీసులు అందనివారు ఈ ప్రకటనను నోటీసుగా భావించగలరు.

షరతులు:- 1. వేలంలో పాల్గొనదలసిన వారు రూ.10,000/- ధరావత్తు చెల్లించి వారి పేరున వేలము తారీఖు తేది 31-07-2024 బుధవారం, మధ్యాహ్నం 2గం.లలోపు నమోదు చేసుకొనవలెను. 2. ఎట్టి కారణం చూపకనే వేలము నిలుపుటకు, తిరస్కరించుటకు, బ్యాంక్ వారికి అధికారము కలదు. 3.వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. 4. ఈ వేలము ఖర్చులు క్రింది ఖాతాదారులే భరించవలెను. 5. నోటీసులు అందనివారు ఇదే ఆఖరి నోటీసుగా భావించగలరు.

వ.నెం	ఖాతానెం.	ఖాతాదారుని పేరు / తండ్రి/భర్త చిరునామా	కట్టవలసిన మొత్తం బాకీ
1	40680791576	పోతిన నాగేశ్వరరావు, తండ్రి వెంకటేశ్వర్లు పంగులూరు	2,10,752/- + వడ్డీ
2	40895242261	పోతిన నాగేశ్వరరావు, తండ్రి వెంకటేశ్వర్లు పంగులూరు	1,20,928/- + వడ్డీ
3	40726400291	కట్టా నాగశివ, తండ్రి జాలయ్య కోటపాడు	21,861/- + వడ్డీ

ఇట్లు : **బ్రాంచి మేనేజరు, జె.పంగులూరు బ్రాంచి**

CHANGE OF NAME

I, MUVVALA GEETHA (OLD NAME), W/O MUVVALA PARDHA SARADHI R/o D.No. 4-99A, TALUKA OFFICE STREET, PODILI, PRAKASAM , DT , A.P. HAVE CHANGED MY NAME MUVVALA GEETHA TO VELLAMPALLI GEETA (NEW NAME) SAME AS INTIMATED TO THE GENRAL PUBLIC

CHANGE OF SURNAME

I, **MUNDLAPATI DORASANACHARI** (Old Name) S/o Mundlapati Babachari born on (05-05-1974) R/o. H.No.1-208-1, Kapu Veedhi, Pamur Village & Post, Prakasam District, Pin-523108, Andhra Pradesh, India, have changed My Surname to **MULLAPATI DORASANA CHARI** (New Name) S/o **MULLAPATI BABA CHARI** Hence forth I will be known as **MULLAPTI DORASANA CHARI** S/O **MULLAPATI BABA CHARI** Will be applicable for all purposes

మహారాజశ్రీ
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

A.R.C. NO : 9/2024

CCKR. Chits &Finance (P) LTD.... Ongole
(వాది తరపున Asst Manager,
Y Ramana Reddy) .....వాది

వర్సెస్

Gunnam Mahalakshmi & 2 Others
.... ప్రతివాదులు

దావా సమన్లు

To

Opp1) Gunnam Mahalakshmi
D/O Adhinarayana, Staff nurse,Govt General Hospital (RIMS)
Ongole Prakasam district

Opp2) Rayala,Ramana
W/O meruga Nageswara Rao,staff nurse, Govt General Hospital (RIMS)
Ongole,prakasam district.

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 13-08-2024 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది :13-08-2024

Order by
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO : 1568/2023

IN

O.S.NO : 547/2023

గంజరపల్లి శివశంకర్ .. పిటిషనర్/వాది

ఎదిరి

తూర్పునాటి గోపాల్ ..రెస్పాండెంట్/ ప్రతివాది

రెస్పాండెంట్ / ప్రతివాది వివరములు

తూర్పునాటి గోపాల్ తండ్రి చెన్నయ్య,
వ్యాపారం, ఇంటి నెం 8-21-24/7బి,
58 సంవత్సరాలు, రాజా నగర్, గిద్దలూరుగ్రామము,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా

సదరు I.A.NO 1568/2023 IN O.S.NO.547/2023 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు I.A. లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిన మీరు కావలనని ఉద్దేశపూర్వకంగా నోటీసు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు I.A. లో నీ పై కోర్టు వారు 06-09-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పై తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పై తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు పిటిషన్ ను పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పిటిషనర్ /వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం : 9849832808

గ్రామ పంచాయతీ కార్యాలయము - మూలగుంటపాడు

ఆర్.ఓ.సి.నెం: 24/2024, **టెండరు ప్రకటన** **తేది: 22-07-2023.**

ప్రకాశం జిల్లా, శింగరాయకొండ మండలములోని మూలగుంటపాడు గ్రామ పంచాయతీ నందు 2024-2025 సంవత్సరమునకు ఈ దిగువ తెలిపిన సామానులు సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు తేది : 30-07-2024 మధ్యాహ్నం 2-00 గం.లకు పంచాయతీ కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-00గం.లకు గ్రామ పంచాయతీ సర్పంచ్ గారి సమక్షములో టెండర్లు తెరవబడును. ఆసక్తి గలవారు ఈ క్రింది వివరముల ప్రకారము టెండరు ధరావత్తు చెల్లించి రశీదును టెండరు షెడ్యూల్ కి జతపరచవలెను.ధరావత్తు చెల్లించని మరియు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	వివరము	ధరావత్తు
1.	మూలగుంటపాడు గ్రామ పంచాయతీనకు 2024-2025సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్.సామానులు సప్లై చేయుట.	రూ.2,000/-
2.	మూలగుంటపాడు గ్రామ పంచాయతీనకు 2024-2025సంవత్సరమునకు అవసరమైన పి.డబ్ల్యు.యస్. స్కీము సామానులు సప్లై చేయుట.	రూ.2,000/-
3.	2024-2025సంవత్సరమునకు పి.హెచ్.సిబ్బంది మరియు ఇతర సిబ్బందికి దుస్తులు, కొబ్బరినూనె, సబ్బులు పాదరక్షలు వగైరాలు సప్లై చేయుట.	రూ.2,000 /-
4.	మూలగుంటపాడు గ్రామ పంచాయతీనకు 2024-2025 సంవత్సరమునకు అవసరమైన కరెంట్ సామానులు సప్లై చేయుట.	రూ.2,000/-
5.	మూలగుంటపాడు గ్రామ పంచాయతీనకు 2024-2025 సంవత్సరమునకు అవసరమైన స్టేషనరీ సామానులు సప్లై చేయుట.	రూ.2,000/-

షరతులు:- 1.టెండరు దారులు జి.యస్.టి., పాన్ కార్డు, బ్యాంక్ అకౌంటు నంబరు కలిగిన వారు మాత్రమే టెండర్లలో పాల్గొనవలెను.
2. టెండరు దారులు ప్రతి వస్తువుకు బహిరంగ మార్కెట్ ధరలకు అనుగుణంగా మాత్రమే టెండరు వేయవలెను.
3.గ్రామ పంచాయతీకి ప్రదానముగా కావలసిన పి.హెచ్. సామానులు సున్నం, బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ మరియు సోడియం హైపో క్లోరైడ్ మొ.న వాటికి ఎక్కువ ధరలు కోడ్ చేసి మిగిలిన వాటికి తక్కువ ధరలు కోడ్ చేసి టెండరు పొందుటకు టెండరు దారు ప్రయత్నించుటకు పంచాయతీ అంగీకరించబడదు.
4.సరఫరా చేయబడు ప్రతి వస్తువు సరియైన క్వాలిటీ మరియు క్వాంటిటి కలిగి యుండవలెను.
5.రవాణా ఖర్చులు టెండరుదారులే భరించవలెను.
6.సప్లై ఆర్డరు మరియు అగ్రిమెంటుకు అనుగుణంగా టెండరుదారులు వస్తువులను సరఫరా చేయవలసి ఉంటుంది.
7. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి పేమెంట్ చెయ్యబడును.
8. టెండరును ఆమోదించుట లేదా తిరస్కరించే అధికారం గ్రామ పంచాయతీకి కలదు.
9. అనివార్య కారణముల వలన టెండరు తేదిని రద్దుపరచే అధికారము పంచాయతీ కార్యదర్శి గారికి కలదు.

(సం)
శ్రీ కె.రామారావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, మూలగుంటపాడు

ప్రతి కేసుకు పరిష్కారం చూపాలి

జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్

పలు పోలీస్ స్టేషన్ల తనిఖీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఒక టైం ఫిక్స్ చేసుకొని ప్రతి కేసు పరిష్కారం అయ్యేలా పోలీస్ సిబ్బంది పని చేయాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. మంగళవారం శింగరాయకొండ పోలీస్‌స్టేషన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి అక్కడ సిబ్బందితో సమావేశమై కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో గొడవలు లేకుండా ముందస్తుగా ఇరు పార్టీలపై బైండోవర్ కేసులు నమోదు చేసి ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం జరిగిందన్నారు. ఎక్కువగా ఆలయాల్లో దొంగతనాలు, ఏటీఎంలో దొంగతనం కేసులు ఉన్నాయని వీటిపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచాలన్నారు. దొంగతనాల కేసుల విషయంలో రికవరీలపై దృష్టి పెట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని దీనిపై సిబ్బందిని పెంచి ట్రాఫిక్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని తెలిపారు. ఈయన వెంట సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ టి.శ్రీరామ్, ఏఎస్ఐ మహబూబ్‌బాషా, ఎస్ఎ బేగ్, రైటర్ షేక్.షాకీర్ తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ స్థితి గతులు, సిబ్బంది పనితీరుని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు చేధించడానికి దోహదపడే దర్యాప్తు విధానాలపై యస్ఐ పున్నారావుకి పలు సూచనలు చేశారు. స్టేషన్‌లో నిర్వహించే రికార్డ్‌లు పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు. స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పోలీసులు పర్యటిస్తూ అక్కడి సమస్యలను పరిష్కరిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలన్నారు. పోలీసు స్టేషన్‌లోని సిబ్బందితో మాట్లాడి వారి పనితీరు వారు ఏఏ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్నారు. అక్కడ ఎటువంటి పరిస్థితులు ఉన్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను తీసుకొని జవాబుదారీతనంగా ఉండాలన్నారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ ఎస్.వి.శ్రీధరరావు, శింగరాయకొండ సిఐ రంగనాద్, టంగుటూరు యస్ఐ పున్నారావు, శింగరాయకొండ యస్ఐ శ్రీరామ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



పోలీస్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ దామోదర్

నకిలీ పట్టాలపై విచారణ చేయాలి

తహశీల్దార్ సోమ్లా నాయక్‌కు బాధితుల వినతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నకిలీ పట్టాలతో తమను మోసం చేసిన వీఆర్వో, మధ్యవర్తి బాలరాజుపై విచారించి చర్యలు తీసుకోవాలని యర్రగొండపాలెంకు చెందిన పలువురు బాధితులు తహశీల్దార్ సోమ్లా నాయక్‌కు అర్జీలు అందజేశారు. యర్రగొండపాలెంలో తిరుమలగిరి కాలనీలో సర్వే 539/1లో ఆరుగురు లబ్ధిదారులకు బాలరాజు అనే వ్యక్తి, గతంలో ఇక్కడ పనిచేసిన వీఆర్వోలు నకిలీ పట్టాలు ఇచ్చారన్నారు. ఆ పట్టాలు చెల్లవని ఇప్పుడు అధికారులు చెబుతున్నారని వాపోయారు. సదరు వీఆర్వోను సంప్రదిస్తే ఆ పట్టాలపై తేదీలు మార్చి ఇచ్చారన్నారు. ఇప్పుడు ఈ పట్టాలు చెల్లడం లేదని, తమను మోసం చేసిన బాలరాజుతో పాటు వీఆర్వోపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

తాగునీరు అందించనున్నట్లు తెలిపారు. మంత్రులు నారా లోకేష్, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీశ్రీబాల వీరాంజనేయస్వామి సహకారంతో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఇ మురళీకష్ణ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్ధన్‌అలి, కనిగిరి ఆర్డిఒ జాన్ ఇర్విన్, దర్శి తహశీల్దార్ సుజాత, కురిచేడు తహశీల్దారు సుధాకర్ పాల్గొన్నారు.

మృత్యుతీగ

(మొదటిపేజీ తరువాయి)

పడినట్లు స్థానికులుచర్చించుకుంటున్నారు.

బాధితకుటుంబాల అండగా ఉంటాం : ఎమ్మెల్యే

విద్యుత్ షాక్‌తో మృతిచెందిన యువకుల కుటుంబాలకు అండగా ఉంటామని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. బాలాజీ,గౌతమ్, నజీర్ మతి చెందడంతో తాను దిగ్భ్రాంతికి గురైనట్లు ఆయన తెలిపారు. యువకులు మృతి గురించి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించినట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మతుల కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు.

కలుషిత నీరే దిక్కు..!

(మొదటిపేజీ తరువాయి)

బెడ్ల గురించి పట్టించుకోని కారణంగా ప్రజలు కలుషిత నీరు తాగాల్సి వస్తుంది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం 3,64,788 గృహాలు ఉన్నాయి. 2019 ఆగస్టు నాటికి 72,292 గృహాలకు కుళాయిలు ఉన్నట్లు అధికారులు తెక్కలు తేల్చారు. మిగిలిన 2,92,496 గృహాలకు తాగునీరు సరఫరా చేసేందుకు జలజీవన్ మిషన్ పథకం ద్వారా పనులు చేపట్టారు. గత ఐదేళ్ళలో కొత్తగా సుమారు 77,884 కుళాయిలు మాత్రమే ఏర్పాటు చేశారు. మరో 2,14,612 గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో జలజీవన్ మిషన్ పనుల్లో పురోగతి లేదు. ఈ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ వాటా ధనంతో పనులు చేపట్టారు. కేంద్రం నుంచి నిధులు వచ్చినప్పటికీ రాష్టప్రభుత్వం నుంచి నిధుల విడుదలలో జాప్యం కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. నూతన ప్రభుత్వమైనా పనులు పూర్తి చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాల్సి ఉంది.

వెనుకబడిన జిల్లాగా ప్రకాశం

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తావనకు రాలేదు. దొనకొండలో రాష్ట్ర ప్రభుత్వమే పరిశ్రమలు పెట్టాలని గతంలో నిర్ణయించింది. కనిగిరి వద్ద యుపిఎ హయాంలో నిమ్జ్ పేరుతో పరిశ్రమల కేంద్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. కేంద్ర బడ్జెట్‌లో దీని ప్రస్తావన కనిపించలేదు. ఇక కేంద్ర బడ్జెట్ అనగానే ఆదాయపన్నులు, ధరల పెరుగుదల, తగ్గుదల వంటివి చర్చకు వస్తాయి. అయితే బడ్జెట్‌లతో సంబంధం లేకుండానే అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. వాటిపై కేంద్రం నియంత్రణ కనిపించడం లేదు. పన్నుల శ్లాబుల్లో స్వల్ప మార్పులు కనిపించాయి. కేంద్ర బడ్జెట్‌లో తొలిసారిగా ప్రకాశం జిల్లా పేరు వినిపించింది. వెనుక బడిన జిల్లాకు రూ.10వేల కోట్లు కేటాయించాలని సిపిఎం చాలా కాలంగా కోరుతోంది. బడ్జెట్‌పై రాజకీయ పార్టీలు స్పందన మిశ్రమంగా ఉంది.

అన్నం తినే పేదలను బిచ్చగాళ్లనడం దుర్మార్గం

టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అన్న క్యాంటిన్‌లలో రూ.5 లు చెల్లించి అన్నం తినే పేదలను వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ బిచ్చగాళ్లనడం దుర్మార్గమని యర్రగొండపాలెం నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మంగళవారం యర్రగొండ పాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల గురించి చులకనగా మాట్లాడటం తగదన్నారు. అన్నం తినేవారు ఎవరూ అన్న క్యాంటీన్ గురించి హేళనగా మాట్లాడరని పేర్కొన్నారు. చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని పేద ప్రజలకు క్షమాపణలు కోరాలని హెచ్చరించారు. మరోసారి ఇలా మాట్లాడితే ఖచ్చితంగా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరబ్రహ్మ స్వరూపమైన అన్నంపై మాట్లాడిన ఎవరూ బాగుపడిన చరిత్ర లేదని పేర్కొన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. లేకపోతే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. అన్న క్యాంటిన్‌లు పెట్టేది పేదల కడుపు నింపడానికి అని తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలో కూడా తొందర్లోనే అన్న క్యాంటిన్‌లను ఏర్పాటు చేసి పేదల కడుపు నింపుతామని తెలిపారు.



మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

సీపీఎం సీనియర్ నాయకుడికి పరామర్శ

ప్రజాశక్తి -శింగరాయకొండ

గత కొంతకాలంగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన గుడ్లూరు మండలం చేవూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీపీఎం కందుకూరు డివిజన్ సీనియర్ నాయకులు నూతలపాటి నరసింహంను సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, సీపీఎం నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, ప్రకాశం జిల్లా కమిటీ సభ్యులు గంటేనపల్లి శ్రీనివాసులు, సిపిఎం ఉలవపాడు కార్యదర్శి జివిబి కుమార్, వలేటివారిపాలెం మండలం పోకూరు శాఖా కార్యదర్శి దువ్వూరి జాన్, లింగసముద్రం శాఖా కార్యదర్శి పొందూరి కొండమ్మ, సీపీఎం చేవూరు శాఖా కార్యదర్శి ఇరు ఇరువురి బ్రహ్మయ్య, సిపిఎం గుడ్లూరు మండల కమిటీ సభ్యులు నూతలపాటి వెంకటేశ్వర్లు, ఉపేంద్ర తదితరులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ నూతలపాటి నరసింహం1981 నుండి 87 వరకు సిపిఎం తరపున గెలిచి గ్రామ సర్పంచ్‌గా చేవూరు గ్రామ అభివృద్ధికి, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో, కందుకూరు డివిజన్‌లో కష్టజీవుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని సీపీఎం నాయకులు తెలిపారు. కమ్యూనిస్టు నరసింహంగా కందుకూరు ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజల మనసులను గెలిచారని తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎక్కడ రాజకీయ శిక్షణ తరగతులు జరిగినా హాజరయ్యేవాడని తెలిపారు. ఆయన అనారోగ్యం నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



నూతలపాటి నరసింహంను పరామర్శిస్తున్న సీపీఎం నాయకులు


వ్యాస చరన పోటీలు నిర్వహిస్తున్న టాటాకన్సల్‌టెన్సీ

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - వేటపాలెం

'స్మార్ట్ ఇండియా నిర్మాణంలో యువత పాత్ర' అన్న అంశంపై మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. టాటా బిల్డింగ్ ఇండియా వ్యాస రచన పోటీల్లో భాగంగా టాటా కన్సల్టెంట్ సర్వీస్ ఆధ్వర్యంలో మండలం పందిళ్ళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పాఠశాల, పట్టణ, రాష్ట్ర, దేశవ్యాప్తంగా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పాఠశాల స్థాయిలో జూనియర్, సీనియర్ విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెడల్స్, ధ్రువీకరణ పత్రాలు అందించారు. పాఠశాల హెచ్ఎం ఎం శేఖరరావు, శివశంకర్, మోహనరావు, ఓంకార్, విజయ వర్ధనరాజు పాల్గొన్నారు.


దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె

రిక్షా కార్మికులకు ఎన్ఆర్ఐ పర్చూరు శ్రీనాథ్ వర్షం సమయంలో ఇబ్బంది పడి ఉపాధి కోల్పోకుండా కార్మికులకు రెయిన్ కోట్స్ మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రైల్వే స్టేషన్ రిక్షా స్టాండ్ పరిధిలో 25మంది రిక్షా కార్మికులకు రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భగా దాత పరుచూరి శ్రీనాథ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. కష్టపడి జీవనం గడుపుతున్న రిక్షా కార్మికులు, పేదలు వర్షాకాలం సమయంలో వర్షంవల్ల ఉపాధి కోల్పోకుండా రెయిన్ కోట్లు ఉపయోగపడతాయని అన్నారు. అందరూ ఐక్యంగా కలిసి ఉండాలని అన్నారు. మంచి ఆరోగ్యం ఉంటే అదే పెద్ద సంపదని సూచనలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు జె ధర్మరాజు, రిక్షా వర్కర్ యూనియన్ నాయకులు ఎం వెంకటేశ్వరరావు, పద్మావతి, రాంబాబు, రంగారావు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న హమాలీలు

హమాలీల బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

హమాలీల బిల్లులు చెల్లించాలని కోరుతూ అద్దంకి, మార్టూరు, పర్చూరు, వేమూరు సివిల్ సప్లయ్స్ పాయింట్లలో మంగళవారం ధర్నా చేశారు. సివిల్ సప్లైస్ పాయింట్ల లో పనిచేసే హమాలీలకు ప్రతినెల 7లోపు ఎగుమతి, దిగుమతి బిల్లులు చెల్లించేవారని, కాని జిల్లాలో గత నాలుగు నెలలుగా 23వ తేదీ వచ్చిన నేటికీ బిల్లులు చెల్లించలేదని పేర్కొన్నారు. తమ కూలీల బిల్లులు వెంటనే ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు రత్నరాజు, కార్యదర్శి ప్రసాదు, విజయరావు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

రోశయ్య కాలనీలో కమిషనర్ పరిశీలన

◆ డ్రైనేజీ నీరు తొలగింపునకు చర్యలు ◆ పట్టణ పౌర సమాఖ్య ధర్నాతో కదిలిన అధికారులు

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని రోశయ్య కాలనీలో మురుగునీరు నిల్వ ఉండటం వల్ల ఆ ప్రాంత వాసులు అంటు వ్యాధుల బారిన పడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ పట్టణ పౌర సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించడంతో అధికార యంత్రాంగం కదిలింది. ఆ ప్రాంత వాసుల సమస్యపై మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి స్పందించారు. పౌర సంఘాల సమాఖ్య కన్వీనర్ ఎన్ బాబురావు, వార్డు కౌన్సిలర్‌లతో కలిసి రోశయ్య కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించారు. మురుగునీరు తొలగింపుకు తాత్కాలిక చర్యలు చేపట్టారు. సందర్భంగా కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ రోశయ్య కాలనీలో మురుగునీరు సమస్య పరిష్కారించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం నిల్వ ఉన్న మురుగు నీటిని ఇంజన్ల సాయంతో తోడించి నీరు పోర్లకుండా కట్టలు వేయిస్తామని అన్నారు. తాత్కాలికంగా సమస్య పరిష్కరిస్తున్నామని అన్నారు. త్వరలో ప్రత్యేక కాలువను ఏర్పాటు చేసి దండుబాట డ్రైనేజీ కాల్వకు అనుసంధానం చేసి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. సమాఖ్య కన్వీనర్ ఎన్ బాబురావు మాట్లాడుతూ 18ఏళ్ల క్రితం మురుగు కాలవను చదును చేసి మౌళిక వసతులు కల్పించకుండా కాలనీ ఏర్పాటు చేశారని అన్నారు. అందుకు ఫలితమే నేడు 30, 31, 32వార్డుల్లోని మురుగు నీరు అంతా రోశయ్య కాలనీ వద్ద నిల్వ చేరి ఆ ప్రాంత వాసులు రోగాల బారిన పడేలా చేస్తుందని అన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు కాలనీ వాసులు ఆరోగ్య రీత్యా ప్రత్యేక దృష్టి పెట్టి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఈ యేసయ్య, ఏఈ, పౌర సంఘాల సమాఖ్య నాయకులు, కౌన్సిలర్ సల్లూరి సత్యానందం పాల్గొన్నారు.


మురుగు కాలువను పరిశీలిస్తున్న కమిషనర్ చక్రవర్తి

కోటపాడు కాలువలో చెట్లు తొలగించాలి

రైతు సంఘం నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - పంగులూరు

కోటపాడు మైనర్ కాలువలోని ముళ్ళ చెట్లను వెంటనే తొలగించి కాలువ మరమ్మత్తులు చేయాలని, సాగు నీటి పారుదలకు ఆటంకం లేకుండా చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గత ఆరేళ్లుగా ఎలాంటి మరమ్మత్తులు లేకుండా సాగర్ కాలువ ఉండటం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. కోటపాడు మైనర్ కాలువపై పంగులూరు నుండి రైతు సంఘం నాయకులు మంగళ వారం పర్యటించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడారు. ఎలాంటి మరమ్మత్తులు చేయకపోవడంతో కాలువ నిండా ముళ్ళ చెట్లు మొలచి అడవిని తలపిస్తున్నాయని అన్నారు. కనీసం ముళ్ళ చెట్లను కూడా తొలగించలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారని విమర్శించారు. ఈ కాలువ కింద కొండ మంజులూరు, కోటపాడు, కళ్ళంవారిపాలెం, చిన్న మల్లవరం, పంగులూరు, చందలూరు గ్రామాలకు చెందిన భూములు సాగులో ఉన్నాయని అన్నారు. గతంలో ఈ ప్రాంతమంతా మాగాని సాగు చేసేవారని అన్నారు. ప్రస్తుతం ఆరుతడి పంటలు వేస్తున్నారని అన్నారు. అయితే ఆ పంటలకు కూడా సాగునీరు అవసరం ఉందని అన్నారు. సకాలంలో సాగునీరు రాకపోవడంతో గతంలో మిర్చి, మొక్కజొన్న పైర్లు దెబ్బతిని రైతాంగం నష్టపోయిన విషయాన్ని గుర్తు చేశారు. ఆరుతడి పైర్లకు సైతం%శీ% నీరందించే విధంగా కాలువ మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఆరేళ్ల క్రితం నాబార్డు నిధుల ద్వారా పనులు చేయించిన అధికారులు, ఆ తరువాత ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. లస్కర్లు కూడా లేకపోవడంతో కాలువలు పూర్తిగా చెడిపోయాయని అన్నారు. వెంటనే సిబ్బందిని నియమించాలని కోరారు. కాలువ గట్లపైన కనీసం ద్విచక్ర వాహనాలు వెళ్ళటానికి కూడా ఇబ్బందిగా తయారైందని అన్నారు. అధికారులు తక్షణమే కాలువలోని ముళ్ళ చెట్లను తొలగించి, కాలువ గట్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు బాచిన ఆంజనేయులు, దొప్పలపూడి పూర్ణయ్య, చింతల బాపనయ్య, సాదినేని ప్రసాద్, సంధిపాగు పోతయ్య, పిన్నిబోయిన కృష్ణమూర్తి, కలవకూరి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి నారయ్య పాల్గొన్నారు.


కోటపాడు కాలువ పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

టోల్‌ప్లాజా కార్మికుల నిరసన ర్యాలీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

టోల్ ప్లాజాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మికులు చేపట్టిన నిరసనలకు సింహపురి ఎక్స్ ప్రెస్ వే లిమిటెడ్ యాజమాన్యం స్పందించకపోవడంతో కార్మికుల నిరసనలు మంగళవారం కూడా కొనసాగాయి. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో టోల్ ప్లాజా నుండి సింహపురి ఎక్స్ ప్రెస్ వే లిమిటెడ్ కార్యాలయం వరకు కార్మికులు బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని యాజమాన్యం ఇచ్చిన హామీ నేటికీ అమలుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకోవడం దారుణమని ధ్వజమెత్తారు. ధరలకు అనుగుణంగా కార్మికు ల వేతనాలు పెంచడానికి టోల్ ప్లాజా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని కోరారు. మొండి పట్టుదలకు పోకూడదని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి రాజశేఖర్, సిరికొండ శ్రీనివాసరాజు, తొట్టెంపూడి కిషోర్, మోహనరావు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న టోల్‌ప్లాజా కార్మికులు

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - మేదరమెట్ల

ఉపాధి కూలీలకు పెండింగులో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలని కొరిశపాడు ఎంపిడిఒ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు మాట్లాడారు. గత ఏడు వారాల నుండి కూలీలకు కూలి ఇవ్వడం లేదని అన్నారు. పే స్లిప్పులు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఆపివేసిన ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఏడాదికి 200 రోజులు పని దినాలను కల్పించడంతోపాటు రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ పనులు ప్రారంభం కాక, ఉపాధి హామీ డబ్బులు రాక వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనుక ప్రభుత్వం వెంటనే బకాయిలు ఇవ్వాలని కోరారు. అనంతరం సూపరింటిండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి మాణిక్యరావు, ఎం పెద్ద సుబ్బారావు, వై రవీంద్రబాబు, కొండ్రి ప్రసాద్, గోకర్ణకొండ కోటేశ్వరరావు, రామయ్య పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధి కూలీలు


సమావేశంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి సుబ్బారావు

వృత్తి కళాకారులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - చీరాల

జానపద వృత్తి కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించి, మరుగున పడుతున్న కలను వెలికి తీయాలని ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి బొనిగల సుబ్బారావు కోరారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళ వారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం జానపద, వృత్తి కళా కారులను ప్రోత్సహించాలని కోరారు. వృత్తి కళాకారుల పెన్షన్ రూ.3వేల నుంచి రూ.6వేలకు పెంచాలని కోరారు. కళా కారుల కోసం బడ్జెట్లో రూ.వెయ్య కోట్లు కేటాయించాలని అన్నారు. కళాకారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టిం చాలని కోరారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఓపెన్ ఆడిటోరి యం నిర్మించాలని, కళాకారులకు వాయిద్య పరికరాలు పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ లాగా కాక కొత్త ప్రభుత్వమైన కళాకారుల గురించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు పి కిరణ్, నాయకులు వి భగవాన్ పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి భూక్యా శాంతిబాయి అధ్యక్షతన బుధవారం ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ గొరికపూడి నితిన్ తెలిపారు. సమావేశంలో విద్య, వైద్యం, వ్యవసాయం, రెవిన్యూ, పం చాయతీరాజ్, ఉపాధి హామీతో పాటు మొత్తం 14 శాఖల పై సమీక్ష జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల అధికా రులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-దర్శి

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. దర్శి మండలం గణేశ్వరపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మెడికల్ క్యాంపును కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి డాక్టర్ వెంకట శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ఎఎన్‌ఎంలతో మాట్లాడారు. గ్రామాల్లో ఫీవర్ సర్వే చేస్తున్నారా, ఈ నెలలో ఇప్పటి వరకు ఎన్ని సార్లు ఫీవర్ సర్వే చేశారు, ఎన్ని ఫీవర్ కేసులు నమోదయ్యాయి తదితర వివరాలపై ఆరా తీశారు. వైద్య పరీక్షలకు వచ్చిన గ్రామస్తులు బంకా కోటమ్మ, వెంకమ్మతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. ఎ ఆరోగ్య సమస్యపై వచ్చారు, గ్రామంలో ఎఎన్‌ఎం వైద్య సేవలు సక్రమంగా అందిస్తున్నారా, మందులు ఇస్తున్నారా అని అడిగితెలుసుకున్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అలసత్వంగా ఉండరాదన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని. ఫీవర్ సర్వే కార్యక్రమం సక్రమంగా జిల్లా కలెక్టర్, వైద్య సిబ్బందిని ఆదేశించారు.



దర్శిలో మందులు పరిశీలిస్తున్న కలెక్టర్



కురిచేడులో సాగర్ జలాలను పరిశీలిస్తున్న కలెక్టర్

కలెక్టర్ వెంట కనిగిరి ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, తహశీల్దారు సుజాత తదితరులు పాల్గొన్నారు.

సాగర్ జలాల ప్రవాహం పరిశీలన

కురిచేడు : కురిచేడులోని 126 దర్శి సబ్ బ్రాంచి వద్ద సాగర్ జలాల ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం త్రాగునీటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి నాలుగు టిఎంసిల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఆ నీటితో నోటిఫైడ్ చెరువులు నింపాలని తెలిపారు. నీటి చౌర్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఎన్‌ఎస్‌పి., రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా కాలువపై పర్యవేక్షణ జరపాలన్నారు. కురిచేడు జడ్‌పిటిసి నుసుం వెంకట నాగిరెడ్డి కలెక్టర్‌ను కలిసి రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిలో ఉన్న చెరువుకు నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ నాగ మురళీ కృష్ణ, డి. విజయలక్ష్మి, ఆర్‌డిఒ జాన్‌ఇర్విన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మద్దాన్ అలీ, ఎఇ. హేమంత్, ఎంపిపి బెల్లం కోటేశ్వరమ్మ, ఎంపిడిఒ సీతారామయ్య, తహశీల్దారు సుధాకర్, కురిచేడు సర్పంచి కేశనపల్లి కృష్ణయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. లాయర్ పేటలోని బాల నాగేంద్ర యాదవ్ కార్యాలయంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, లీగల్ సెల్ జిల్లా నాయకులు సుంకర సాయిబాబా పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈసందర్భంగా జడ బాలనాగేంద్ర మాట్లాడుతూ పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5లక్షలు ప్రమాద బీమా, ప్రమాదాల వల్ల హాస్పిటల్ పాలైతే రూ.50వేల వరకూ మెడికల్ పాలసీ వర్తిస్తుందన్నారు. పార్టీ ఏర్పాటు చేయబోయే కమిటీలలో అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు తమ కార్యాలయంలో సంప్రదించి సభ్యత్వం తీసుకోవాలని కోరారు.



సభ్వత్వం నమోదు చేస్తున్న నాయకులు

ఆరో రోజూ అన్నదానం

డొక్కా సీతమ్మ పేరుతో జనసేన పార్టీ నాయకులు జడ బాలనాగేంద్రం స్థానిక లాయర్‌పేటలోని కొండయ్య బంకు వద్ద నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమం ఆరో రోజు మంగళవారమూ కొనసాగింది. కాపు నాయకులు ఆరిగ శ్రీనివాసరావు, మైన్యూస్ అధినేత కొండూరి విశ్వసేన్ అన్నదానాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బాల నాగేంద్రను ఈసందర్భంగా వారు అభినందించారు.

ఉమ్మడి ప్రకాశంను

వెనుకబడిన జాబితాలో చేర్చటంపై హర్షం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడంపై జిల్లా మంత్రులు, టిడిపి ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, కందుల నారాయణ రెడ్డి, బిఎన్.విజయకుమార్, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఎంఎం. కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపారు. ప్రకాశం జిల్లా అభివద్ధికి ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో జిల్లాను అన్ని విధాల అభివద్ధి చేస్తామని తెలిపారు.



సిఎంకు ధన్యవాదాలు చెబుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

27 వరకూ ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఆధార్ కార్డులలో చిరునామా, మొబైల్ నెంబర్ అప్డేట్‌కోసం ప్రభుత్వం అప్డేట్ ఆధార్ డాక్యుమెంట్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, అందులో భాగంగా ఈనెల 23 నుంచి 27 వరకూ ఒంగోలు నగరంలోని పలు సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంతరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 100 శాతం ఆధార్ నమోదు ధ్యేయంగా ఈ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 0–5 పిల్లల కొత్త ఆధార్ కార్డు కోసం, ఆధార్ కోర్డులో చిరునామా, మొబైల్ నెంబర్ అప్డేట్ చేయించుకోవాల్సిన వారి కోసం ఈ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 23,24 తేదీల్లో బొల్లినేనివారిపాలెం, కరవది డొంక, పేర్నమిట్ట ప్రతిభ జూనియర్ కాలేజి, అన్నవరప్పాడు సచివాలయాలు, 25, 26, 27 తేదీల్లో రాజీవ్ గృహకల్ప, కొప్పోలు, పేర్నమిట్ట ప్రతిభ జూనియర్ కాలేజి, త్రోవగుంట, పెళ్లూరు సచివాలయాలు, రాజీవ్ గృహకల్ప, కొప్పోలు, పేర్నమిట్ట ప్రతిభ జూనియర్ కళాశాల,త్రోవగుంట, చెరువుకొమ్ముపాలెం సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు జరుగుతాయని చెప్పారు. సరైన డాక్యుమెంట్లు సమర్పించి ఆధార్ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

24 నుంచి ఉచిత వైద్యశిబిరాలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం గ్రామంలోని శ్రీనాంచారమ్మ తల్లి పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు ఈనెల 24 నుంచి 28 వరకూ వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజల సౌకర్యార్థం ఐదు రోజుల పాటు కొత్తపట్నం గ్రామంలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించనున్నట్లు ఒంగోలు శ్రీరామ్‌మల్టీ స్పెషాలటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలిపారు. వైద్య శిబిరం ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ అందుబాటులో ఉంటుందన్నారు. కొత్తపట్నం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు, బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రజలు ఈ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అత్యవసర వైద్య సేవల కోసం హెల్ప్‌లైన్ నంబరు 8184828282 ను సంప్రదించాలని డాక్టర్ చాపల వంశీ కృష్ణ తెలిపారు.

ఎంసిబి బాక్సు ఏర్పాటు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ట్రాన్స్‌ఫార్మర్లతో పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో ఈనెల 22న కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి విద్యుత్ ఎఇ స్పందించారు. ఉప్పుగుండూరు ఎస్‌సి కాలనీ పాఠశాలల సముదాయం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎంసిబి బాక్సు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎఇ మాట్లాడుతూ ట్రాన్‌ఫార్మర్ల వద్ద ప్రమాదాలను నివారించేందుకు ఎంసిబి బాక్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేలాడుతున్న విద్యుత్ తీగలు, ఒరిగిన విద్యుత్ స్తంభాలకు మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.

తర్లుపాడులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-తర్లుపాడు

ప్రజాశక్తి కథనానికి స్పందన

తర్లుపాడులో అధ్వానంగా పారిశుధ్యం, అధ్వానంగా స్మశాన వాటికలు అనే శీర్షికలతో రెండు కథనాలు ఇటీవల ప్రచురితమయ్యాయి. ఈ కథనాలకు మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా స్పందించారు. తర్లుపాడులో పారిశుధ్యం పై చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. దీంతో పంచాయతీ యంత్రాంగం కలిసింది. దోమల నివారణకు గ్రామంలో ఫాగింగ్ చేపట్టారు. శివాలయం వద్ద, కోట వీధి వద్ద కాలువల్లో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించారు. మురుగు సక్రమంగా పారేందుకు మార్గం సుగమం చేశారు.

ఇసుక ఉచితమా...! అదెక్కడ...?

ప్రజాశక్తి-మార్కాపురం

సార్వత్రిక ఎన్నికల సమయంలో టిడిపి అధినేత చంద్రబాబు ఇసుక ఉచితంగా ఇస్తామని ఊదరగొట్టారు. ఆయన మాటలను జనం నమ్మారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో కూటమిని గెలిపించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టారు. ఇసుక ఉచితంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఉచిత ఇసుక ఎక్కడ ఇస్తారో తెలియక వినియోగదారులు తికమకపడుతున్నారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్, దగ్గుబాటి పురందేశ్వరి పదేపదే చెప్పారు. భవన నిర్మాణ యజమానులు, బిల్డర్లు కొందరు ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన మాటను నమ్మారు. నిర్మాణ పనులను సైతం ఆపుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఉచిత ఇసుకపై సిఎం చంద్రబాబు సంతకం చేశారు. ఉచిత ఇసుక అడ్రస్ దొరక్క వినియోగదారులు జుట్టు పీక్కుంటున్నారు.

మార్కాపురం నానాటికీ పట్టణం విస్తరిస్తోంది. పెద్ద పెద్ద భవంతులు, అపార్ట్‌మెంట్లు పుట్టుకొస్తున్నాయి.



ఇసుక కొరతతో ఆగిన భవన నిర్మాణం

రోజుకు 100 లారీల ఇసుక అవసరం. ఇక్కడికి అవసరమైన ఇసుక నెల్లూరు, కడప రీచ్‌ల నుంచి మార్కాపురం పట్టణానికి చేరుతుండేది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఉచిత ఇసుకతో కొంత ఆర్థిక భారం తగ్గుతుందని అందరూ భావించారు. ఉచిత ఇసుక ఊరటగా ఉంటుందని సామాన్యులు సంబరపడ్డారు. ప్రస్తుతం అందుకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయి. ఉచిత ఇసుక ఊసే లేదు. ఒక్కో టన్ను ఇసుక ఇంటికి చేరే సరికి రూ. 1800 చెల్లించాల్సి వస్తోంది. గత ప్రభుత్వంలో టన్ను రూ. 1200 మేర లభించేది. ఉచితం అని ప్రకటించిన తరువాత గతంలో కంటే ధర పెరగడమేమిటని వినియోగదారులు నివ్వెరపోతున్నారు.

మార్కాపురం పట్టణంలో ఇసుక డంపింగ్ యార్డు ఏర్పాటు చేయలేదు. జరుగుమల్లి సమీపంలో ప్రభుత్వంలో డంప్ చేసిన ఇసుకను తోలుకోవాలని అధికారులు సలహా ఇస్తున్నారు. అక్కడ ఇసుక టన్ను రూ. 250 చొప్పున విక్రయిస్తున్నారు. ఒక్కో లారీలో 20 టన్నులకు మించి ఇసుక సరఫరా చేయకూడదని నిబంధన ఉంది. ఇసుక వినియోగదారుడు ఇంటికి చేర్చుకునే సరికి తడిసి మోపెడు అవుతోంది. కొనుగోలు, రవాణా ఖర్చుతో కలిసి టన్ను ఇసుకకు రూ. 1800 వెచ్చించాల్సి వస్తోంది. నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు వద్ద డంప్ చేసిన ఇసుక టన్ను రూ. 370 చొప్పున విక్రయిస్తున్నారు. గతంలో టన్ను ఇసుక రూ. 1200 ఇంటికి చేరేంది. ఉచితమని చెప్పిన తర్వాత రూ. 1800 పెరగమేమిటనేది ప్రజల్లో చర్చనీయంశంగా మారింది. ఇసుక అందుబాటులో లేని కారణంగా భవన నిర్మాణ రంగంలోనూ పనులు మందగించాయి. ఆ రంగంపై ఆధారపడ్డ వివిధ రకాల పనుల్లో కార్మికులకు తాత్కాలికంగా ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ప్రచార ఆర్భాటానికే 'నాడు - నేడు'


శాసన సభలో ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన నాడు - నేడు పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆ శాఖను ప్రక్షాళన దిశగా చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు కోరారు. శాసన సభలో ఆయన మంగళవారం మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నాడు నేడు పథకాన్ని ప్రచార ఆర్భాటానికి వాడుకున్నారని ఆరోపించారు. పేదల కోసం పథకం రూపొందించామని గొప్పలు చెప్పారని అన్నారు. వాస్తవానికి 2014 -2019 మధ్య ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. పేద విద్యార్థులు అన్ని వసతులు ఉన్న పాఠశాల్లో చదువుకోవాలని పథకాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రూ.4800 కోట్ల వెచ్చించి అన్ని పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు చంద్రబాబు చర్యలు తీసుకున్నారని అన్నారు.


అంజిరెడ్డి అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

ముగిసిన అంజిరెడ్డి అంత్యక్రియలు

ప్రజాశక్తి - పంగులూరు

రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి సమీప బంధువు, వైసీపీ కొండమూరు గ్రామ నాయకులు భీమనాదం అంజిరెడ్డి అంత్యక్రియలు మంగళవారం కొండమూరు గ్రామంలో జరిగాయి. అంజిరెడ్డి కుమారుడు సుబ్బారెడ్డి చితికి నిప్పంటించి అంత్యక్రియలు నిర్వహించారు. అంజిరెడ్డి అనారోగ్యంతో ఆదివారం మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే. అమెరికాలో ఉన్న ఆయన మను మరాలు సాయిశ్వేత మంగళవారం గ్రామానికి చేరుకున్నారు. అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వై విభద్రారెడ్డి అంజిరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అంజిరెడ్డి భౌతికకాయాన్ని కడసారి చూడటానికి మండలంలోని తెలుగుదేశం, వైసీపీ చెందిన అనేక మంది నాయకులు వచ్చారు. తెలుగుదేశంకు చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు చింతల సహదేవుడు, చంద్రశేఖరరావు, పిచ్చిరెడ్డితోపాటు, వైసిపి నాయకులు, రాష్ట్ర రెడ్డి సంఘం జిల్లా అధికార ప్రతినిధి సిహెచ్ శంకరరెడ్డి, తిరుమలరాజు, గాదె బ్రహ్మారెడ్డి, జంపనిరాజా, బ్రహ్మారెడ్డి, ఆదిరెడ్డి, ఆరికట్లవారిపాలెం సర్పంచ్ స్వయంపు సురేష్, కృష్ణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

మురుగు కాలువలు శుభ్రం

ప్రజాశక్తి - పంగులూరు


మురుగు తీస్తున్న కూలీలు

పంగులూరు పంచాయతీ దళిత కాలనీలలో మురుగు కాలువలను మంగళవారం శుభ్రం చేస్తున్నట్టు పంచాయతీ సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ, సునీత తెలిపారు. సోమవారం నుండి రెండు దళిత కాలనీల్లోని మురుగును కూలీల ద్వారా తీస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం వర్షాకాలం రావడంతో వర్షాలకు మురుగు కాలవల్లో నీళ్ల వెళ్ళటానికి ఆటంకంగా ఉందన్నారు. పైగా సైడ్ కాలువల్లో నీరు నిలువ ఉండటం వలన దోమలు వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. సైడ్ కాలంలోని మురుగునీరు క్రిందికి నేరుగా వెళ్ళేందుకు, కాలువల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారం, మురుగును తొలగిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం 24మంది కూలీలను ఉపయోగిస్తున్నామని తెలిపారు. వారం రోజుల పాటు మురుగు తొలగింపు పని జరుగుతుందని చెప్పారు.

ఉపాధి బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - పంగులూరు


ఉపాధి కూలీ చెల్లించాలని నిరసన తెలుపుతున్న కూలీలు

ఉపాధి కూలీల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ మండలంలోని కోటపాడు గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు మంగళవారం నిరసన తెలిపారు. ఉపాధి కూలీలు పని చేసే స్థలంలోనే నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ ఈ ఏడాది తాము చేసిన పనిలో ఐదు వారాల డబ్బులు ఇంతవరకు చెల్లించలేదని అన్నారు. డబ్బులు ఇవ్వకుండానే పని ఆపేసారని, మళ్లీ రెండు వారాల నుండి పని పెడుతున్నారని, అయితే ఉపాధి కూలీ బకాయిల విషయం మాత్రం చెప్పడం లేదని అన్నారు. సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం నడిచి వచ్చి పని చేసి మళ్లీ నాలుగు కిలోమీటర్లు నడిచి వెళుతున్నామని తెలిపారు. మా కష్టాన్ని చూసి అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. సుమారు నాలుగు నెలల నుండి వ్యవసాయ పనులు లేవని, మరో రెండు మూడు నెలల వరకు వ్యవసాయ పనులు ప్రారంభం కావన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తాము ఎలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి డబ్బులు తక్షణమే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో పిన్ని బోయిన కృష్ణమూర్తి, పోతినేని నాగేశ్వరరావు, కల్వకూరి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి గోవిందమ్మ, కెళ్ళ సీతమ్మ, గుంటుపల్లి నారయ్య, పామూరు ధనలక్ష్మి, బిజ్జం మాలక్ష్మమ్మ, పులిఖండం వెంకటరమణ, బీజ్జం సుధాకర్, బిజ్జాం, సుబ్బారావమ్మ, తాళ్లూరి అంజమ్మ పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులను నింపండి

ప్రజాశక్తి - పంగులూరు


కాలువ పరిశీలిస్తున్న ఎన్ఎస్పి ఈఈ ఉమామహేశ్వరరావు

సాగర్ కాలువల ద్వారా వచ్చే నీటిని గ్రామాల్లోని తాగునీటి చెరువులను నింపుకోవాలని ఎన్ఎస్పి ఈఈ ఉమామహేశ్వరరావు సూచించారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా చెరువులు నింపాలని సిబ్బందిని కోరారు. పల్నాడు జిల్లాలోని 18వ మైలు దగ్గర నుండి మంగళవారం ఆయన నాగార్జునసాగర్ కాలవను పరిశీలిస్తూ కోనంకి సబ్ డివిజన్‌కు వచ్చారు. 37వ మైలు రామకూరు దగ్గర ప్రస్తుతం పమిడిపాడు మేజర్, యద్దనపూడి మేజర్లకు 378 క్యూసెక్కుల నీరు వస్తుందని తెలిపారు. రేపటికి ఈ నీటి ప్రవాహం మరింత పెరగవచ్చని చెప్పారు. సోమవారం నీటి ప్రవాహం బాగా ఉండగా మంగళవారం కొంత తగ్గిందని అన్నారు. అయితే బుధ వారానికి కొంత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం వస్తున్న నీటిని వృధా కాకుండా చూడాలని, కోటపాడు, ద్రోణాదుల, నూతలపాడు మైనర్లతోపాటు, పమిడి పాడు మేజర్ కాలువ పరిధిలోని మంచినీటి చెరువు లన్నిటినీ నింపాలని కోరారు. డివిజన్లోని కాలువల పరిస్థితి ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్ఎస్పి కోనంకి సబ్ డివిజన్ డిఈ స్వామి, జెఈలు బాలకృష్ణ, సుబ్బారావు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక పంపిణీలో మేలైన సేవలు అందించాలి

ప్రజాశక్తి - రేపల్లె


అధికారులతో మాట్లాడుతున్న జెసి సుబ్బారావు

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత ఇసుక పాలసీని సమర్ధవంతంగా ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ప్రభుత్వం ఎర్పాటు చేసిన ఉచిత ఇసుక పంపిణీ కమిటీ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉచిత ఇసుకను ప్రజలకు అందించేందుకు ప్రత్యక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉచిత ఇసుక పంపిణీలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ప్రజల అవసరాలకు తగినంత ఇసుక నిల్వలు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఇసుక అందుబాటులో ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని తెలిపారు. ఉచిత ఇసుకను అందించే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి తగిన సలహాలు, సూచనలు చేయవచ్చని అన్నారు. అనంతరం పట్టణంలోని 18వ వార్డులోని ఎంఎల్ఎస్ పాయింటును సందర్శించారు. అక్కడున్న బియ్యం, గోధుమ పిండి ప్యాకెట్, కందిపప్పు తదితర నిత్యవసర సరుకులను పరిశీలించారు. గోడౌన్‌లోని స్టాకు రిజిస్టర్‌లో నమోదు చేసుకున్న స్టాక్ వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డిఓ హేలా షారోన్, అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు, రూరల్ సీఐ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

హెల్మెట్ వినియోగం తప్పనిసరి

ప్రజాశక్తి - చీరాల


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జడ్జి రెహానా

ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక చీరాల ఇంజనీరింగ్ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్‌కె రెహానా హాజరై మోటారు సైకిళ్ల నడిపే విద్యార్థులంతా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. తద్వారా ప్రమాదాల నుండి రక్షణ పొందటమే కాకుండా, జరిమానాల బారిన పడకుండా దూరంగా ఉండొచ్చని, మారిన నూతన చట్టాలకు అనుగుణంగా హెల్మెట్ లేని వాహన దారులకు భారీగా జరిమానాలు విధిస్తారని, మద్యం తాగి వాహనం నడపం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల రైడింగ్, రెక్లెస్ డ్రైవింగ్, బైక్ రేసింగ్ ,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం తదితర అంశాలను వివరించారు. వాటికి విధించబోయే జరిమానాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి జగదీష్, 2వ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్ సత్యనారాయణ, ఎంవిఐ బి రామకృష్ణారెడ్డి, న్యాయ వాద సంఘ అధ్యక్షులు జి రమేష్ బాబు, రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు ఎ రాజాసాల్మన్, న్యాయవాది సిహెచ్ రామారావు, సమాజిక కార్యకర్త పిఎల్‌విఎస్‌డి మతీన్, ఈపురుపాలెం ఎస్ఐ ఎం శివ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఇఒ బి సుధాకరరావు

ఎన్ఇపిపై ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి) ప్రవేశపెట్టి నాలుగేళ్లయిన సందర్భంగా డిఇఒ, సమగ్ర శిక్ష ఎపిసి సూచనల మేరకు తిమ్మాయిపాలెం ప్రాథమిక పాఠశాల్లో రెండవ రోజు పునాది అభ్యసన, సంఖ్యా శాస్త్రం, నైపుణ్యాల అభివృద్ధి విజయవంతంగా అమలు చేయడానికి సమాజ భాగస్వాములకు అవగాహన కల్పించారు. ఎంఇఒ బి సుధాకరరావు మాట్లాడారు. జూలై 22 నుండి 28వరకు వారం రోజుల పాటు మండలంలోని అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్ పి గంగాధరరావు, హెచ్ఎం ఎం సర్వేశ్వరరావు, సిఆర్ఎంటి ఎం రమేష్ పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కొల్లిపర నాగయ్య, మలాది శ్రీనివాసరావు సౌజన్యంతో కాకానిపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.7వేల విలువైన నోట్ బుక్స్, పెన్నులు, బిస్కెట్లు, డెట్టాల్ హ్యాండ్ వాష్ బాటిల్స్ మంగళవారం పంపిణీ చేశారు. దాత కొల్లిపర నాగయ్యను సన్మానిం చారు. తమ విద్యార్థులకు అవసరమైన బుక్స్ పంపిణీ చేసినందుకు రోటరీ ప్రతినిధులకు హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు, మలాది శ్రీనివాసరావు, చిన్ని మురళీకృష్ణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, కొల్లిపర నాగయ్య, తాళ్లూరి బాబురావు, హెచ్ఎం విజయభాస్కర్, విద్యా కమిటీ ఛైర్మన్ చందు పాల్గొన్నారు.

బాపట్ల : అన్నిదానాల కన్నా విద్యాదానం మిన్నని ఎంఇఒ ఎస్ నిరంజన్ అన్నారు. మండలంలోని చెరువు జమ్ములపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎన్‌జిఒ అసోసియేషన్ కోశాధికారి పానకాల రాయుడు సహకారంతో సమకూర్చిన నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులను ఆయన మంగళవారం పంపిణి చేశారు. దాత పానకాల రాయుడు మాట్లాడుతూ ప్రతిఏటా తమ వంతు సహాయంగా నోటు పుస్తకాలు, పెన్నులు అందిస్తున్నామని అన్నారు. హెచ్ఎం ఎం ప్రకాశవర్ధిని అధ్యక్షత వహించిన సభలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బిఎస్ నారాయణభట్టు, జోగి శ్యామసుందరి, జెసిఎన్ఎంఎం సొసైటీ అధ్యక్షులు కన్నెగంటి జాన్ వెస్లి, అంగన్‌వాడీ కార్యకర్తలు మెర్సి, సోనీ, కీర్తన పాల్గొన్నారు.


చేప పిల్లలను వదులుతున్న మలేరియా అధికారులు

దోమల నివారణ చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల

దోమల నివారణకు జిల్లా వ్యాప్తంగా మంచినీటి చెరువుల్లో 90వేల గంబూజియా చేప పిల్లలను వదిలినట్లు మలేరియా పర్యవేక్షణ జిల్లా అధికారి జూగుంట రాంబాబు తెలిపారు. పట్టణంలో 3వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ చెరువులో గంబూజియా చేప పిల్లలను వదిలారు. దోమలు ప్రబలకుండా చేప పిల్లలను అన్ని చెరువుల్లో వదిలినట్లు తెలిపారు. దోమల పెరుగుదలను అరికట్టేం దుకు నీటిలో పెరిగే దోమ గుడ్లు లార్వా, ప్యూపా దశలో ఉన్న దోమల నిర్మూలించే గంబూసియా చేపలను విడు దల చేసినట్లు తెలిపారు. చెరువుల్లో వదిలే చేప పిల్లలు అంగుళం సైజులో ఉంటాయని తెలిపారు. చేప పిల్లలను జిల్లాలో అన్ని గ్రామాల మంచినీటి చెరువుల్లో వదిలామన్నారు. వైద్య ఆరోగ్య సబ్ యూనిట్ అధికారి యూసఫ్ షకీల్ పాల్గొన్నారు.



జగన్మోహన్‌రెడ్డితో అశోక్ బాబు, జోషికాంత్

జగన్మోహన్‌రెడ్డిని కలిసిన అశోక్

ప్రజాశక్తి - వేమూరు

వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు, వైసిపి నాయకులు జోషికాంత్ ఢిల్లీలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మంగళవారం కలిశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించేందుకు వెళ్లిన జగన్మోహన్‌రెడ్డి నివాసంలో కలిశారు. అశోక్ బాబుతో పాటు నాయకులు జల్లి జోషికాంత్, కొండేపి వైసిపి నాయకులు చింతపల్లి హరిబాబు నియోజకవర్గ పరిస్థితులు, కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై చర్చించినట్లు తెలిపారు.

ఉపాధి పనుల రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి - పర్చూరు

ఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సామాజిక తనిఖీల్లో డ్వామా ప్రాజెక్ట్ డైరక్టర్ ఎస్ రాజేష్ రికార్డులను పరిశీలించారు. జరిగిన పనిదినాలు, కార్మికులకు ఇచ్చిన వేతనాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం జరిగిన సోషల్ ఆడిట్లో విలేఖరులు అడిగిన ప్రశ్నలు, సందేహాలకు సమాధానం చెప్పారు. కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన పనిదినాలు తప్పనిసరిగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ చంద్రశేఖర్, ఎపిఒ డక్కుమల్ల బుల్లయ్య పాల్గొన్నారు.



క్విజ్‌పోటీలు నిర్వహిస్తున్న రేడియో ఆర్టిస్ట్ సాంబయ్య

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - పర్చూరు

బ్యాంకుల జాతీయకరణ, సామాన్యులకు అందు బాటులో బ్యాంకు సేవలు అనే అంశంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించినట్లు రేడియో ఆర్టిస్ట్ పిన్నక సాంబయ్య తెలిపారు. మండలంలోని అడుసుమల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన క్విజ్ పోటీల్లో అల్లూరి సీతారామరాజు గ్రూపుకు మొదటి బహుమతి, నెహ్రూ గ్రూపుకు ద్వితీయ బహుమతి, అంబేద్కర్ గ్రూపుకు తృతీయ బహుమతి లభించినట్లు వివరించారు. గతంలో ఇందిరా గాంధీ 14 బ్యాంకులను జాతీయకరణ చేసిన విషయాన్ని ఆయన విద్యార్థులకు వివరించారు. పలువురు ఉపాధ్యాయులు సాంబయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలానికి 242 రుణాలు ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తల ప్రోత్సాహం కింద ఉన్నాయని, లబ్ధిదారులచే దరఖాస్తు చేయించాలని ఎపిఎం బి అనురాధ సూచించారు. మండల సమైక్య నందు మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో 242 రుణాల్లో 41 రుణాలు రూ.5లక్షలకు పైబడి ఉన్నాయని, 201 రుణాలు రూ.5లక్షల లోపు ఉన్నాయని తెలిపారు. కనుక బ్యాంకర్స్‌తో మాట్లాడి అర్హత ఉన్న లబ్ధిదారులకు అవగాహన కల్పించి వారిచే దరఖాస్తు చేయించాలని తెలిపారు. స్త్రీ నిధి 100శాతం రికవరీ చేయడానికి కావలసిన పరిస్థితులను సమీక్షించారు. ఎపిఎం బి అనురాధ, సీసీలు వై సాంబయ్య, ఎస్‌కె మస్తాన్, ఎం చంద్రశేఖర్, ఎస్ఎన్ మేనేజర్ నాగ శంకర్రావు, సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతుల రాజ్యం, ఈఒలు పాల్గొన్నారు.

ఆంగ్లేయులకు సింహస్వప్నం ఆజాద్

ప్రజాశక్తి - బాపట్ల

భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారికి సింహ స్వప్నంగా మారిన చంద్రశేఖర్ ఆజాద్ ఉద్యమ స్ఫూర్తి స్వాతంత్రోద్యమ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలుస్తుం దని ఎంఇఒ డి ప్రసాదరావు అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ 118వ జయంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రసాదరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న తొలి సాయిధ పోరాట యోధుడు ఆజాద్ అన్నారు. లాలా లజపతిరాయ్ మృతికి కారణమైన ఆంగ్లేయ అధికారులపై ప్రతీకారం తీర్చుకొని భారతీయుల సత్తా చాటారని అన్నారు. ఆంగ్లేయుల చేతికి చిక్క కూడదనే ఆలోచనతో చివరకు బ్రిటిష్ పోలీసులు చుట్టుముట్టగా తనను తాను పిస్తోల్ తో కాల్చుకొని అమరుడయ్యారని గుర్తు చేశారు. ఆజాద్ జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు, జమృద్ భాష, కో ర్నేయలు పాల్గొన్నారు.



ఆజాద్, తిలక్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎంఈఓ

భట్టిప్రోలు : స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్, బాల గంగాధర తిలక్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నీలం దేవరాజ్, హెచ్ఎం రామ కోటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి మనోజ్ తదితరులు ఆజాద్, తిలక్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమామహే శ్వరరావు, సిఆర్పి కృష్ణారావు పాల్గొన్నారు.

అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు మంజూరు చేస్తున్నామని, అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తామని ప్రకటించడం హర్షణీయమని అన్నారు. గత ఐదేళ్ళ పాలనలో అభివృద్ధిలో వెనకడుగులో ఉన్న రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఐదేళ్ళ కాలంలో పూర్తి స్థాయిలో సహకరిస్తామని ప్రకటించడం రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి శుభ సూచికమని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించిందని అన్నారు. విశాఖ - చెన్నై, ఓర్వకల్లు - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించడం గొప్ప విషయమని అన్నారు. విభజన చట్టానికి కట్టుబడి ఉండడంతో పాటు ఏపీలో ప్రత్యేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని పేర్కొన్నారు.

రేపల్లె : ఎన్డీఎ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తుందని నల్లూరిపాలెం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వీరవల్లి శివరామకృష్ణ అన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు సాయం, అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు కేటాయింపు ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేశారు. తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

భట్టిప్రోలు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలు చేపట్టడంతోనే రాష్ట్రానికి వివిధ రకాల అభివృద్ధి పనులకు వరాలు లభించాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తోనుగుంట్ల సాయిబాబా పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు కృషి వలన నేడు కేంద్ర బడ్జెట్లో నిధులు, విభజన చట్టంలోని అంశాలను పరిష్కారానికి చర్యలు, పారిశ్రామికరణకు అతిపెద్ద కారిడార్ నిర్మాణానికి నిధులు బడ్జెట్లో కేటాయించడం చంద్రబాబు కృషికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, డొక్కు శ్రీనివాసరావు, కొన్నిపాటి లోకానంధ్, ఇస్మాయిల్, వీరయ్య పాల్గొన్నారు.

ప్రేయసి మోసం చేసిందని ఆత్మహత్య

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని గొరిగపూడి పంచాయతీలోని దాసరి పాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కట్టుపల్లి రవి కుమారుడు కట్టుపల్లి సుధాకర్ బాబు (27) హైదరా బాదులో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో అక్కడే ఓ యువతి ప్రేమిస్తున్నానని నమ్మ బలికి మోసం చేయడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో సుధాకర్ బాబు మృత దహాన్ని స్వగ్రామమైన దాసరపాలెంకు మంగళవారం తీసుకువచ్చారు. సమా చారం తెలుసుకున్న వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు తనయుడు వరికూటి గౌతం వారి ఇంటికి వెళ్లి సుధాకర్‌బాబు మృతదేహానికి పూలమాల వేసిన నివాళు లర్పించారు. యువత ప్రేమ పేరుతో అఘాయిత్యాలకు పాల్పడి కుటుంబ సభ్యులను రోదనకు గురి చేయటం సరికాదని సూచించారు. సుధాకర్ బాబు కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ కుటుంబ సభ్యులకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

పురుగు ఉధృతి నివారణకు కషాయం తయారీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని చింతమోటు గ్రామంలోని ఎన్‌పిఎం షాపు నందు పంటలు ఆసించే పురుగు ఉధృతిని నివారించడానికి ప్రకృతి వ్యవసాయం ద్వారా వివిధ రకాల ఆకులు, అలములతో దశకర్ణి కషాయాన్ని మంగళవారం తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంటి బాలపాప మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో లాభదాయకం అన్నారు.కార్యక్రమంలో ఎల్2 సునీత, ఐసిఆర్‌పిసిలు చందోలు సుశీల, పరిశ ప్రసన్న, రేవతి పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న న్యాయవాది ఆళ్ల సూరిబాబు

గర్భిణికి రక్తదానం

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అరవపల్లికి చెందిన నిండు గర్భిణీకి ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం న్యాయవాది, సీనియర్ రిపోర్టర్ ఆళ్ళ సూరి బాబు సకాలంలో ఇచ్చారు. స్థానిక బ్లడ్ బ్యాంకులో సమయానికి రక్తం అందుబాటులో లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు మేము సైతం అనే సంస్థను సంప్రదించారు. ఆ సంస్థ ప్రతినిధులు ఫోన్ చేసిన వెంటనే తాను ఇస్తానని చెప్పి సూరిబాబు ముందుకు వచ్చి రక్తం దానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన సూరి బాబును మేము సైతం సభ్యులు అభినందనలు తెలిపారు. విషయం తెలుసుకున్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు, తోటి న్యాయవాదులు సూరిబాబును అభినందించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ఇప్పటికీ తాను 8సార్లు రక్తదానం చేశానని చెప్పారు. ఇదంతా మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితోనే సాధ్యమైందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రక్తదానం చేసి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వేరొకరి ప్రాణాలు కాపాడాలని కోరారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - వేటపాలెం

సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీలతో ఆయన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధంపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఆయా గ్రామ పంచాయతీలకల్లో బ్లీచింగ్ తగిన మోతాదులో నిల్వలు ఉంచుకోవాలని సూచించారు. నీరు, దోమల వలన వచ్చే డయేరియా, మలేరియా, డెంగ్యూ వ్యాధులు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మురుగు కాల్వాలలో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని చెప్పారు. వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలని సూచించారు. ప్రతిరోజు నిర్వహించే పనులను యాప్స్ ద్వారా నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఈఓఆర్డీ ఎం శ్రీనివాసరావు, సెక్రటరీలు బడుగు రమేష్ బాబు, బాలిగ సురేంద్ర, శవనం రాజశేఖరరెడ్డి, పర్నం పూర్ణ కుమారి, కె శివలీల, పి శారద, ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అబ్దుల్ హుస్సేన్

సహ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - కొల్లూరు

సమాచార హక్కు చట్టం ప్రభుత్వ వ్యవస్థ పనితీరులో పారదర్శకత, జవాబు దారితనాన్ని పెంచేందుకు 2005 అక్టోబర్ 12న అమల్లోకి వచ్చిందని ఎడిఎ అత్తర్ హుస్సేన్ తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ మీటింగ్ హాల్ నందు జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆర్టిఐ ద్వారా సమాచారం సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలని అన్నారు. గరిష్టంగా 30రోజుల్లో అందించాలని చెప్పారు. సమాచారం బట్టి ప్రతి పేజీకి రెండు శాతం చొప్పున చెల్లించవలసి ఉంటుందని అన్నారు. గడువు దాటిన తరువాత సమాచారం ఉచితంగా ఇవ్వవలసి వస్తుందని అన్నారు. లివింగ్ స్టన్ ఈ చట్టంలోని సెక్షన్లను వివరించారు. సదస్సుకు ఆర్ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ, డిప్యూటీ తహశీల్దారు, ఈఓ పిఆర్డి, ఎఈ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - చిన్నగంజాం

నివాస ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఒ ఎస్‌విజికె మూర్తి అన్నారు. మండలంలోని పెదగంజాం పంచాయతీ కోడూరివారిపాలెం నందు వైరల్ ఫీవర్స్ కారణంగా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విషజ్వరాలు ఉన్న ప్రజల ఇళ్లను పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య అధికారుల సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకోలని చెప్పారు. నీలాయపాలెంలోని ఎస్డబ్ల్యుపిసి షెడ్‌ను సందర్శించిచారు. వెంటనే వినియోగంలోకి తీసుకు రావాలని చెప్పారు. చింతగుంపల్లెలోని సైడ్ కాలవలు పరిశీలించి కాలువల్లోని సెల్ట్, చెత్తను తొలగించాలని ఆదేశించారు.

ప్రభుత్వ స్థలాలు పరిశీలన


స్థలాలను పరిశీలిస్తున్న బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

సమీకత కలెక్టరేట్ భవనానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పరిశీలించారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలను మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం కలెక్టరేట్ 57.17 ఎకరాల విస్తీర్ణంలో ఉందని అధికారులు వివరించారు. ఆ భూమికి సంబంధించిన దస్త్రాలు, మ్యాపులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టరేట్ భవనం 57 ఏకరాలలో విస్తరించి ఉండటంతో ఆ భూమి సరిహద్దులలో ఆయన పర్యటించారు. అనంతరం ప్యాడిసన్ పేటలో ఖాళీగా ఉన్న 54.16 ఎకరాల ప్రభుత్వ భూమినిపరిశీలించారు. మూలపాలెంలోని వైద్య కళాశాల భవనం వద్ద ఉన్న భూమినిపరిశీలించారు. అదేవిధంగా కర్లపాలెం సత్యవతి పేటలోని తాటితోపు స్థలాన్ని పరిశీలించారు.అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలపై నివేదికను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, బాపట్ల ఆర్‌డిఒ రవీందర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు ఉన్నారు.

మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత

- గంజాయి, ఇతర మత్తుపదార్థాల కట్టడికి పటిష్ట చర్యలు

- బాపట్ల ఎస్‌పి తుషార్ దూడి



ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మహిళలు, చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు బాపట్ల జిల్లా ఎస్‌పి తుషార్ డూడి తెలిపారు. నేరాలను నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఎస్‌పి ఆదేశాల మేరకు జిల్లాలోని నిర్మానుష్య ప్రదేశాలు, ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసు సిబ్బంది గస్తీ నిర్వహించారు. అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి, గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను, నిల్వలు, వినియోగాన్ని అరికట్టడానికి, ఆకతాయిల ఆగడాలను కట్టడికి జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహించినట్లు తెలిపారు. నిర్మానుష్య ప్రదేశాలలు, నేరాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది విస్తతంగా గస్తీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రధాన కూడళ్ల, పాఠశాలలు, కళాశాలలు, ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా మహిళల పట్ల, చిన్నారుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి ఇతర ముత్తు పదార్థాలను రవాణా చేసిన, కలిగి ఉన్నా, విక్రయించినా వారిపై కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన వారు వాటి బారి నుంచి బయట పడాలనే ఉద్దేశం ఉంటే పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు. అలాంటి వారిని రీహాబిలిటేషన్ సెంటర్ల పంపి కౌన్సెలింగ్ ఇవ్వనున్నట్లు ఎస్‌పి తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌పై భిన్న స్వరాలు

- అభివృద్ధి సంక్షేమాలకు పెద్ద పీట : బిజెపి, టిడిపి

- విభజన హామీలు అమలు చేయాలి : వామపక్షాలు

ప్రజాశక్తి ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రూ.48.21 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. అధికార బిజెపి- తెలుగుదేశం- జనసేన పార్టీలు అభివృద్ధి, సంక్షేమాలకు పెద్ద పీట వేశాయని చెబుతున్నాయి. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీలను బడ్జెట్‌లో పొందుపరచలేదని వామపక్షాల నాయకులు విమర్శిస్తున్నారు. ప్రత్యేక హోదాపై కేంద్రంపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తేవాలని వారు సూచిస్తున్నారు. బడ్జెట్‌లోని ముఖ్యాంశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షల కోట్లు, విద్య - నైపుణ్యాభివృద్ధికి రూ.1.48 లక్షల కోట్లు, గ్రామీణాభివద్ధి శాఖకు రూ.2.66 లక్షల కోట్లు, మహిళాభివద్ధికి రూ. 3.00 లక్షల కోట్లు, వ్యవసాయం - అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు, రైల్వేలకు రూ.2.50 లక్షల కోట్లు, పట్టణ గహాలకు రూ.2.2 లక్షల కోట్లు, మధ్య తరగతి నివాసాలకు అభివద్ధికి 10 లక్షల కోట్లు, రక్షణ శాఖకు రూ. 4.54 లక్షల కోట్లు, హోం శాఖకు రూ.1.50 లక్షల కోట్లు కేటాయించారు. కేంద్ర బడ్జెట్‌పై పలు పార్టీల నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అవన్నీ వారి మాటలల్లోనే...

విభజన హామీలు నెరవేర్చాలి

- సయ్యద్ హనీఫ్, సిపిఎం జిల్లా కార్యదర్శి



రాష్ట్ర పునర్విభజన చట్టం లోని హామీలు అమలు చేయటం ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందు తుంది. అమరావతి నిర్మా ణానికి రూ.15 వేలు కేటాయి ంచటం, పోలవరం నిర్మాణానికి అదనపు నిధులు కేటాయిం చటాన్ని స్వాగతిస్తున్నాం. ప్రకాశాన్ని వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేశాం. 53 మంది కార్యకర్తలు జైలు జీవితం అనుభవించారు. కేంద్ర బడ్జెట్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చటం ముదావహం. గతంలో ప్రకటించిన విధంగా గిరిజన యూనివర్సిటీ, పెట్రోలియం యూనివర్సిటీ, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు ఏర్పాటు చేయాలి.ఒంగోలులో ట్రిపుల్‌ఐటి, ప్రకాశం యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసి సొంత భవనాలు నిర్మించాలి. దొనకొండ పారిశ్రామిక కారిడార్, దొనకొండ విమానాశ్రయం, కనిగిరి నిమ్జ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి.

ప్రత్యేక హోదాపై ఒత్తిడి తేవాలి

- ఎంఎల్. నారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి



రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించటాన్ని స్వాగతిస్తున్నాం. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని ప్రత్యేక హోదా సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రపై ఒత్తిడి తీసుకురావాలి. నిరుద్యోగ నిర్మూలనకు, అధిక ధరలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా గుర్తించడంతో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు ఉపయోగపడతాయని భావిస్తున్నాం. పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా, పునరావాస ప్యాకేజీ ఇవ్వకుండా ప్రాజెక్టు పూర్తి చేస్తామనడంతో ప్రయోజనం లేదు. సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం జెడి(యు) నేత నితీష్ కుమార్ తో కలిసి కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, సాధించుకునేందుకు సన్నద్ధం కావాలి.

ప్రజల ఆశలు గాలికొదిలేసిన బడ్జెట్

చిట్టిపాటి వెంకటేశ్వర్లు
సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి



కేంద్ర బడ్జెట్‌లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు గాలి కొదిలేశారు. వ్యవసాయాన్ని, ఉపాధిహామీ పథకాన్ని నిర్లక్ష్యం చేసింది. బడ్జెట్ కేటాయింపుల్లో ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలకు తీరని అన్యాయం జరిగింది. ప్రజలు అనేకపోరాటాలు చేసినా విభజన హామీల ప్రస్తావన బడ్జెట్‌లో లేదు ప్రత్యేకహోదాను సాధించడంలో ఆంధ్రలో తెలుగుదేశం, వైసిపి పూర్తిగా విఫలమయ్యాయి, వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టాలి రాజధాని నిర్మాణానికి, పోలవరానికి సహాయం చేస్తామని ఈ బడ్జెట్లో కొన్ని నిదులు కేటాయించారు.

అభివృద్ధి, సంక్షేమాలకు పెద్ద పీట

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి



వికసిత్ భారత్ 2047 విజన్‌కు అనుగుణంగా లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.48.21 లక్షల కోట్లతో 7 సారి ప్రవేశపెట్టిన 2024-25 పూర్తి స్థాయి బడ్జెటులో అభివద్ధి, మౌలికవసతుల మరియు సంక్షేమాలకు పెద్ద పీటవేశారు. ప్రకాశం జిల్లాను వెనుకబడ్డ జిల్లాగా గుర్తించి కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జిల్లా ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

నిధులు కేటాయింపు హర్షణీయం

దామచర్ల జనార్దన్ రావు, ఒంగోలు ఎమ్మెల్యే



రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్ల నిధులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో కేటాయించటం హర్షణీయం. తెలంగాణ నుంచి విడిపోయిన తరువాత రాజధాని లేని ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని నిర్మాణానికి ఒకేసారి భారీ బడ్జెట్‌ను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రజలు రుణపడి ఉంటారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు పెద్ద పీట వేసింది.బడ్జెట్‌లో ప్రకాశం జిల్లాకు ప్రాధాన్యం దక్కడం శుభసూచికం.

వెనుకబడిన జిల్లాగా గుర్తించటం శుభపరిణామం

మండువ లావణ్య

ఒంగోలు పార్లమెంట్ తెలుగు మహిళ కార్యదర్శి



ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చటం శుభపరిణామం. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సముచిత కేటాయింపులు చేసినందుకు ధన్యవాదాలు. ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించి రాయితీలు కల్పిస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించడం జిల్లా లోని నిరుద్యోగ యువతకు ఓ వరం.

రాష్ట్రానికి నిధులు కేటాయించటం హర్షణీయం

పివి శివారెడ్డి, బిజెపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్‌లో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు కేటాయించటం హర్షణీయం. కేంద్రం సముచిత ఆలోచనతో అన్ని రంగాలకు బడ్జెట్ కేటాయింపులు చేశారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి, యువతకు, చిరు వ్యాపారులకు, వివిధ రంగాలలో పనిచేయు ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేసింది. విభజన హామీలు రాజధాని అవసరాన్ని గుర్తించి ప్రత్యేక ఆర్థిక సాయం అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆంధ్ర ప్రదేశ్ జీవన నాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు జలకల రాబోతోంది.